జ్యోతి కథల పోటీలో
ప్రత్యేక బహుమతి
పొందిన కథ

# ఆట

నందిని సిధారెడ్డి

నియోన్ లైట్ల తెల్లటి వెలుగులో వెన్నెల మరుగున పడిపోయింది. మిల్క్ బల్బులా కనిపించే నిండు చంద్రుడి వంక చూస్తేగానీ, అవి వెన్నెల రోజులని తెలీనట్టుంది. సిటీలో రోజూ వెన్నెలే. అయినా — బాలి లాంటి వాళ్ళకేం వెన్నెల? బాలి లేచి నాలుగు దిక్కులూ చూసి చేతులు పైకెత్తి ఆవులించి మళ్లా కూచున్నాడు.

అయోమయం 'బంగు'లా తిప్పుతుంది.

ఆలోచన్లు గుండు సూదుల్లా గుచ్చుకున్నాయి.

మిర్చీల్లేని మిర్చీ పొట్లాం కాయితం రెపరెపలాడ్తూ వొచ్చి బాలి మొహానికీ, పెదవికీ అతుక్కుపోయినట్టుపడి జారిపోయింది.

'కాయితం' పొద్దున ఆ కాగితం కోసమే, అనవసరంగా నర్సితో తగూపెట్టుకున్నాడు. బొగ్గులకుంటలో కాయితాలు వెతుకుతున్నాడు తను. దూరంగా పాత న్యూస్ పేపర్ ఫుట్ పాత్ మీద కొట్టుకుపోతుంది గాలికి. తనూ దాని వెంటే కొట్టుకుపోతున్నట్టు నడిచాడు. ఎక్కడ్నుంచో దెయ్యంలా వచ్చింది నర్సి. పెద్ద మిఠాయి దొరికినట్టు, రిలీజింగు నాడే సినిమాకు అందునా మ్యాట్నీకి టికెట్ దొరికినట్టు గభాలున పేపరు తీసేసుకుంది. అంతే తను రెచ్చిపోయి నర్సిని తోసేసి కాగితం లాగేసుకోబోతుంటే ఎవరో 'షై' కట్టుకున్నతను

'బాబూ అరే బాబూ

ఆశ్చర్యం! ఎవరో షై కట్టుకున్నతను పిలుస్తున్నాడు. అక్కడ యిక్కడా ఆ! అత ఏక్కడికెందకొ స్తడలే?

"బాబూ, బీరు తెచ్చిపెడతావా?" షై ఊగ్తుతూ అడిగింది.

బాలి యింక ఆలోచన్లు చుట్టచుట్టి పక్కకు పెట్టేశాడు. "ఓ యస్ సర్"

"ఏం బీరు తెస్తావ్"

"సర్, మీరెద్దెమ్మంటె గద్దెస"

"ఈ షాప్లో ఏమేం దొరుకుతాయ్?"

"సార్

ఈసుగా చూసే బారీగాని వైపు అమాయకంగా చూస్తూ నెత్తి గోక్కొని, "కింగ్ఫిషర్, ఈగలూ, సిల్వరూ, టూఫూ ఆ సార్, యూబీ "

"ఇంకా పేర్లన్నీ చదువక్కర్లేదు కాని, యూబీ తెస్తవా మరి"

"ఎన్ని సార్"

"ముందైతే ఓ రెండు బీర్లు పట్రా" ఇరవై నోటు తీసిచ్చింది షై. మూలకు పడేసిన సంచిని భుజానికి తగిలించుకుని నడవబోయాడు బాలి.

"ఇదిగో, బాబూ రెండ్రూపాయలవి తినడానికేవైనా పట్రా — నేనిక్కడ ఓ కార్నర్కి కూచుంటా, వచ్చేయ్" షై ఊగుతూ నడిచింది.


బెల్లం మట్టమీద పెట్టుకుని నాకుతూ పరిగెత్తేవాడిలా పరిగెత్తబోయి మెల్లగానే నడిచాడు బాలి. జానీకి వాన్ని తన్ని ఆ బేరం లాక్కోవాలన్నంత కోపం వచ్చింది కానీ, తన్నుకోని రెండ్రోజులయినా కాందే మళ్ళా

అది, చదువులకి షూరిటీ యివ్వలేం కానీ, సరదాలకీ, తగాదాలకీ పుట్టినిల్లైయిన యూనివర్శిటీ కాంపస్.

మనిషికి అన్నింటికన్నా ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి—విద్యార్థులకు చదువులకన్నా ఆటలే ఆరోగ్యకరం కాబట్టి — ఆర్ట్స్ కాలేజి

## రచయిత గురించి

తేదీ ఎప్పుడో తెలీదు కాని, నాకు ఊపిరి పోసింది రత్నమ్మా, బాల్ సిద్దారెడ్డి. ఆ ఊపిరికి చూపులు ఇచ్చింది సాహిత్యమే.



ప్రస్తుతం ఉస్మానియా తెలుగుశాఖలో 'Concept of the sun in modern poetry' మీద యం. ఫిల్ చేస్తున్నా.


నా రచనకి అయిదేళ్లు నిండినా రాసిన కథలు తక్కువ. శివారెడ్డి కవిత్వమన్నా గోర్కీ వచనమన్నా ప్రాణం. ఇరానీ హోటళ్ల సందడన్నా, మనుషుల్ని హడావుడి పెట్టే ఉదయమన్నా ఇష్టపడతాను. శీలా వీర్రాజు చిత్రాలని కూడా. శ్రీకంఠమూర్తి 'జాతర' మరువాడ 'గోడ' మోహన్ 'రాముల వారి గుడిముందు' అల్లం రాజయ్య 'చిలకా నువ్వెటు వెళ్లావ్' భైరవయ్య 'బాస్టర్డ్స్ బట్ పిక్ లైట్స్' మంథా 'కృష్ణపక్షం' నాకు నచ్చిన కథల్లోకొన్ని. జంపన పెద్దిరాజు 'ఫాల్ ఫౌల్'ని. మళ్లామళ్లా చదువుకోవటం చాల ఇష్టం.

---

శవతల ఖాళీస్థలమంతా ప్లే గ్రౌండ్స్. అంతర్జాతీయంగా మన దేశ ఖ్యాతి ఏ రంగం నిలబెట్టలేక పోయినా, కనీసం క్రికెట్టయినా నిలబెడుతుందేమోనన్న ఆశతో, క్రికెట్ మీద కోట్లకుకోట్లు ఖర్చుపెట్టి—ఆఫీసులకు సెలవులిచ్చి, ఆకాశవాణుల్లో కామెంట్రీలు పెట్టి, జనాన్ని అలవాటు చేసి క్రికెట్ కళని ప్రోత్సహించే పవిత్ర భారతదేశంలో ఆ యూనివర్శిటీ కూడా ఒక భాగమే కనక—క్రికెట్ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేయాలి కనక — నాలుగు క్రికెట్ గ్రౌండ్స్‌ని ఏర్పాటు చేసింది. ఇంకా బాస్కెట్ బాల్‌కి, షెటిల్‌కి, టెన్నిస్‌కి....ఆటకో కోర్టు చొప్పున ఆ గ్రౌండ్ విలసిల్లుతోంది. పగలంతా బౌలింగ్‌లతో, రన్స్‌తో, బ్యాటింగ్స్‌తో ఆ గ్రౌండ్ అలసిపోతుంది. చీకటి పడుతూనే సేద దీర్చుకొంటుంది. మత్తుగా తాగేస్తుంది. ప్లే గ్రౌండ్ కాస్త డ్రింక్స్ కాంపౌండ్‌గా పరిణతి చెందుతుంది.

ఆ గ్రౌండ్ ముందు పక్కకి విద్యార్థుల హాస్టల్స్ వున్నాయి, వెనకాతలే-బార్ షాప్స్, హోటల్స్, సెకన్స పుస్తకాల షాపులూ వున్నాయి.

ఆటలతో, చదువులతో యితర కలాపాలతో అలిసిపోయిన హాస్టల్ విద్యార్థులూ—పక్కనే తార్నాకలో పెళ్ళాలతో, ఆఫీసులతో యితర సమస్యలతో విసిగిపోయిన మూడంకెల గుమాస్తాలూ—ప్రాకెట్లతో, ఫైటింగులతో సర్వ రౌడీయిజాలతో పెట్రేగిపోయే గళ్ళలుంగీ విగ్రహాలూ—ఇంకా కొందరు, అన్ని రకాల చాలామంది సాయంత్రాన్ని అనుభవించటానికి అక్కడికి చేర్తారు. ఆ గ్రౌండ్ చాలా విశాలమైంది కాబట్టి ఆంధ్రదేశంలాగే అందర్నీ ఆదరించి అతిథి మర్యాదలు చేసే పానపూర్ణ. జట్లు జట్లుగా కళకళలాడుతూ పాటలతో, పద్యాలతో

చర్చలతో తిట్లతో సందడిగా వుండి జాతర్లా వుంటుంది. కానీ, బాలికే జాతర్లో గారడీ ఆటలో తీగమీద నడిచే కుర్రాడిలాగానో, బలికోసం తీసుకెళ్ళే గొర్రెపిల్లలాగానో వుంటుంది

మస్తాన్, జానీ, వాలీ వీళ్ళు ముగ్గురూ అక్కడ డ్రింక్స్ సప్లయ్ చేస్తారు. అయిదింటి నుంచి ఏటులకోసం చూసే వేశ్యల్లో ఎదురు చూస్తూనే వుంటారు. సప్లయ్ చేసినందుకు వీళ్ళేమీ డిమాండ్ చేయరు. వాళ్ళ దయా, ధర్మం. కానీ, ఖాళీ అయిన బాటిల్సే వాళ్ళకు కూలీ.

ఒక బ్యాచికి ఎవరు సప్లయ్ చేస్తే ఆ బ్యాచితాగిన ఖాళీ బాటిల్సన్నీ అతనికే చెందాలనేది అక్కడి రూల్. రూలంటే మన దేశంలోలా రాయబడి అమలు జరగనిది కాదు రాయబడకుండానే అమలు జరిగేది.

బాలికి పదేళ్ళుంటాయ్. బాలి ఎప్పుడూఅదోలాకప్పిపెట్టుకున్నట్టుకనిపిస్తాడు. ముఖంలో ఏదో ఒక రూపేణా అతని విషాదం వొలుకుతూ వుంటుంది. అందరితో చాలా సరదాగా, జాలీగా మాట్లాడుతాడు. అందర్నీ త్వరగా ఆకర్షించే గుణమేదో వాడిలో వుందని జానీగాడికి ఈసు ఆ గుణాన్ని చూసే మస్తాన్ వాలి అంటే ఇష్టపడతాడు కానీ, జానీగాడికి భయపడి వాడు చెప్పినట్టే చేస్తూ వాస్తోనే కలిసుంటాడు మస్తాన్.

కాలి నొప్పివల్ల పరిగెత్తలేకపోతున్నాడు బాలి. షాపులోంచి తిరిగివస్తున్న బాలికి పరిగెత్తుతున్న మస్తాన్ ఎదురయాడు. "సీకోస్రం సై గట్టుకున్నోడ్రా బై గాడ్దారినట్టే వొరుతండు. జల్ది వోరబై."

"నువ్వేట్రా ఏమన్న తగిలిందా "

"గంద్కే గదబై పోతాంది. ఆ జానీగాడెమొ దొర్లాగ కూసుంటడు. నేనెమొ కుక్కోలె ఆడిక్కీ ఈడిక్కీ దిర్గాలె. కిస్మత్ బేకూఫ్ దడుక్కొచుకున్నం ఏం జేస్తంర బై"

పూర్తిగా చీకటిపడింది.

ఐదారు బ్యాచ్‌లు సిటింగులో వున్నట్టున్నయ్.

మాటలు మామూలుగా చిదురుముదురుగానే వున్నాయ్.

ఇంకా అందుకోలేదు.

"సార్, తీస్కొచ్చిన సార్" అంటూ బీరు సీసాలు, మిర్చిపొట్లం, ఖారపొట్లం తీసిచ్చాడు. తిడుతున్న వాడల్లా బీరుసీసా ముట్టుకుని చూశాడు. అంతే — బీర్‌సీసాలాగే తనూ 'కూల్' అయిపోయాడు. బాలిని పేరూ అదీ అడిగి అప్యాయంగా పలకరించాడు. బీరు సీసాని ముద్దెట్టుకున్నాడు. బాలికి సంబంధించిన ఇతర విషయాలు అడుగుతున్నాడు. వాడు ఓపెనర్‌తో బీరుసీసాలు ఓపెన్‌చేసినట్టే చాలా విషయాలు చెప్పాడు.

"బాలీ" పిలుపు గాల్లో తేలింది,

"ఇపుడే వాస్త సార్" అని గాల్లో పరిగెత్తాడు.

సాధారణంగా హాస్టల్ స్టూడెంట్సయితేనే తనని పేరుపెట్టి పిలుస్తారు. వాళ్ళే నిత్య కస్టమర్లు కొబట్టి.

ఎవరో కాదు రాజన్‌సాబ్.

బాలి దృష్టిలో అమితాబ్ బచన్ అతను. ఎప్పుడూ అతన్తోపాటు ముగ్గురో నల్గురో వస్తుంటారు. ఈ సారి ఇద్దరే వచ్చారు. వాళ్ళిద్దర్నీ అంతకు ముందెన్నడూ చూసినట్టు గుర్తులేదు.

"అచ్చా బాలీ తీన్‌బీర్ హోనా."

"క్యాసాబ్ ముగ్గురున్నారు మూడు బీర్లేమయితయి."

రాజన్ ఒక చెయ్యి జేబులోపెట్టి ఒక చెయ్యితో కళ్ళద్దాలు సవరిస్తున్నాడు.

"బాద్‌మే దేకింగే, పహెలేతో తీన్ మంగావ్ అచ్చా బాలీ మేరా బ్రాండ్ యాద్ హైనా" రెండు పదిరూపాయల నోట్లు తీసిచ్చాడు.


"అవ్ సాబ్ అంత యాదుంది. మీ అడ్డ సుతం యాదుంది. గట్లమరిస్తె. ఎట్లసాబ్ మీ అసోంటాళ్ళను. నిమిషంల వొస్త" అంటూ పరిగెత్తబోయేసరికి కాలు నొప్పి ఇమ్మడైందేమో, పరుగుని నడకలోకి మార్చేసాడు.

చింతాకుతో రెండుకట్లు కట్టినా తగ్గలేదు.

తనని అయ్య దగ్గరికి తీస్కోని కాలు నిమురుతూ కట్టు కడతావుంటే అయ్యలోనే అవ్వ కనిపించినట్లయింది. అవ్వ గుర్తుకొస్తూనే దుఃఖం కట్టలు తెంచుకుని వస్తుంది. హిమాయత్ నగర్‌లో మార్వాడీ సేఠ్ బంగ్లాకి సిమిటి టాప్ పోసిన్నాడు-నిచ్చెనమీంచి పడిన అవ్వ-ఆ తర్వాత రెండ్రోజులకి చనిపోయిన్నాడు ఎంత ఏడ్చాడో కనీసం చావుకైనా అన్నగాడు రాలేదు. ఎంత పాకెట్ మారైనా అవ్వ గుర్తు రాదా? వాడి తాగుడు-వాడి జులాయితనం అయ్యన్నీ, తన్నీ, అందర్నీ మరిపించేసింది.

తను వొచ్చిన పని మరచినట్టు బార్లు దాటేసి పోయానని గుర్తొచ్చి వెనక్కి మరలాడు బాలి.

రాజన్‌సాబ్ ఎప్పటి అడ్డా మీద లేడు. అక్కడెవరో సాయిబుల్లాంటివాళ్ళు తెలుగులో తాగుతున్నారు. రాజన్ తెలుగువాడిలాగే వున్నా ఉర్దూలోనే తాగుతాడు. బాలి అంతా వెతికాడు. ఎక్కడా కనిపించట్లేదు. జాతర్లో తండ్రి దొరకని పిల్లాడిలా తిరుగుతావుంటే జానీగాడు తన్ని చూసుకుంటూ నవ్వుతాడు. టైం వేస్టయి పోతుంది. వచ్చే బేరాలన్నీ జానీగాడి పాలవుతాయి. రంధ్రం దొరకని ఎలుకలా ఆలోచిస్తూ, పిలవటానికి భయపడి కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు బాలి.




"అరె బే బాలీ" కేక కొట్టొచ్చినట్టుంది.

ఆ కేక రాజన్‌దే. వెళ్ళాడు. అక్కడే రోడ్డుపక్క ఫూల్ కింది గొందిలో కూచున్నాడు. తెచ్చినవి వాళ్ళకిచ్చేసి "జల్దినొస్త సార్" అంటూ వెదుక్కుంటూ తన అడ్డామీది కొచ్చేశాడు.

ఎనిమిది దాటింది.

కాంపౌండంతా అసెంబ్లీ శీతకాల సమావేశాల్లా గులగుల్లాడ్తోంది.

సిటింగ్స్ కోసం జట్లు వస్తూనేవున్నాయ్.

బాలీ, మస్తాన్‌ల పుణ్యమా అని షాపుల్లోంచి సీసాలు జట్లుజట్లుగా లేచొస్తున్నాయ్.

పాపం. బాలి అందర్నీ సరిగా సముదాయించలేకపోతున్నాడు.

అందరూ పిలవటమే.

అందరూ తిట్టటమే.

ఈమధ్య ఎప్పుడూ ఈ రోజంతా హడావుడి లేదు. దానికి తోడు ఈ రోజే కాలునొప్పి మొన్న జానీగాడు తగువు పెట్టుకోకపోతే ఈ రోజింత అవస్థయేది కాదు. తనూ పరిగెత్తేవాడే మస్తాన్‌లాగా. ఆ బాడుకావ్, అనవసరంగా తనమీద పడుతున్నాడీ మధ్య. శుక్రవారంనాడు ఆ దరిద్రం గ్రూప్ వచ్చింది. వాళ్ళే సీసాలవీ తెచ్చుకున్నారు. పోయేటప్పుడు తనని పిలిచి ఆ ఖాళీ బాటిల్స్ తీసుకుపొమ్మన్నారు. వాళ్ళు పిలవకపోతే అవి జానీగాడికే వదిలేసేవాడు. పిలిచారు కదా అని తెచ్చుకుంటే వాడు తగువు కొచ్చాడు. ఎంత సర్దిచెప్పినా లాభం లేకపోయింది. చివరకు బాటిల్స్ ఇస్తానన్నా ఊరుకోక వాటిని పగలేశాడు. కొన్ని ముక్కలు తన కాలికి గుచ్చి రక్తం చిమ్మాయి. ఆవేశంతో తనూ వాడిమీద పడ్డాడు. మస్తాన్‌గాడూ, ఇంకెవరో వచ్చి ఇద్దర్నీ చల్లబరిచారు.

"అరేఁ ఈ సారి బీరు అప్పుడంత సల్లగ

లేదేంట్రా" మీసాలు గద్దించేయి.

తనకేం చెప్పాలో తోచలేదు.

అతనో లారీ డ్రైవర్. అంటే లారీని అమాంతం తలమీద పెట్టుకుని నడవగలిగే వాడు. అతను పట్టుపడితే వుడుంలా వదలడని చాలామంది అంటారు. నల్లగా కాలయముడు లాగే వుంటాడు కాబట్టి చాలామంది ప్రాణాలు తీసుకుని కేబిన్‌లో పెట్టుకున్నాడు. అతను లారీ నడపనప్పుడల్లా తాగుతాడు. అతన్ని చూస్తే చాలా భయం బాలికి. తంతాడేమోనని భయంగా వుంటుంది. వాడి చేతిలో తనో బంతి అయినట్టు కుంచించుకుపోతాడు.

"బాలి" తెల్లపై మళ్ళా పిలిచింది.

సమయం, సాకూ దొరికిందని సంతోష పడ్తూ "అభ్బీ ఆతాసాబ్" అని అటువేపు నడిచాడు.

"క్వార్టర్ విస్కీ" మత్తుగా చెప్పాడు.

అప్పటికే రెండు బీరు బాటిల్స్ ఖాళీ చేశాడు.

మళ్ళా విస్కీ!

"విస్కీ ఎట్లా తాగుతరు సార్."

"అరేయ్. నీపేరేంది, బా బాలీ, కె యస్ ఐ కంపెనీ మేనేజర్ చెప్పాక నీకెందుకు పో. వాంటెడ్ క్వార్టర్ విస్కీ" ఈ సారి యాభయి నోటు తీసిచ్చాడు.

పై ముద్దుగానే వుంటుంది.

ఇదీ అంటూ ఖచ్చితంగా చెప్పలేని ఏదో భావం ఆ మొహంలో వుంటుంది. ఆ కళ్ళు ఆ ఒళ్ళు చూస్తుంటే ఎందుకో సిగ్గు పడుతున్నట్టు కుంచించుకుపోతాయి. అందుకే— బార్స్‌లో తాగలేక ఇక్కడి కొచ్చాడేమోనని అనుమానంగా వుంది బాలికి.

"పో. త్వరగా పట్రా పో" అంటూ ఖాళీ బాటిల్ తీసుకుని పదే పదే ముద్దు పెట్టుకున్నాడు.

బాలి పెళతా పెళతా రాజన్ దగ్గరకెళ్ళి "కుచ్ హోనా సాబ్" అడిగాడు.

"అచ్చా, బాలీ, నా పేర్జెప్పి మూడు బీర్లు తీస్కరా" కళ్ళద్దాల్ని తీసి తుడిచి పెట్టుకుంటూ అన్నాడు.

"ఇయ్యరు సాబ్."

"ముందు నువ్ పొయ్యేదుగు."

"లేద్సార్."

పక్కతను ఇరవై నోటుతీసి "మూడు తీస్కరా వో" అన్నాడు.

"నక్కో కైలాస్ ఉనో దేతా."

ఈలోగా బాలీ డబ్బులు తీసుకని వెళ్ళి పోయాడు.

వీళ్ళమధ్య మెదలడం కంటే గాల్లో గడ మీత నడవడమే హాయిగా వుంటుందనిపిస్తుంది బాలికి.

అయ్యలాగే తనూ ఓ దగ్గర చెప్పులు కుట్టు కుంటూ కూచున్నా పొయ్యేది?

పొయ్యేది ఎప్పుడో?

పొయ్యేది—పొయ్యేది

వండటానికి పొయ్యేది?

అవ్వ పోయాక పొయ్యేసుకుని వంట మొదలెట్టిన రోజున తన చెయ్యి కాల్చుకున్నాడు.

చెయ్యేకాదు ఆ నాడే అంతా కాల్చుకున్నా పొయ్యేది.

"సేర్‌జీ మూడు టాప్, క్వాటర్ విస్కీ."

మొదట్లో బీరు తాగాలనిపించే దెపుడయినా. అడుగు చుక్కలయినా వుంచరు లక్కీ డ్రాప్స్ అంటూ చివరంటా పీలుస్తారు. బీరు విస్కీ ఎలాగూ తాగలేదు తను. పొద్దుట్నుంచి సంక టయినా తాగలేదు.

తెల్ల'పై'కి విస్కీ యిచ్చేసి రాజన్ వైపు బయల్దేరాడు.

పదకొండవుతోంది. ఎక్కడి వాళ్ళక్కడ వెళిపోతున్నారు. జనం పల్చబడింది. మొదట్లా బోసిపోయినట్లుందా గ్రౌండ్. ఇంటికెళ్ళి పోవాలి. అయ్య తాగి టాప్ గేర్‌లో వుండుంటాడు.

"అరేయ్ బేకూఫ్ ఇది 'టాపే'నా బే" రాజన్ కళ్ళద్దాల చాటునుంచి అరిచాడు. గుక్కలో బీరు నేలమీద ఊసాడు, తిడుతూ.

"టాపే సార్" బాలి జవాబు.

మళ్లా ఓ గుక్క పోసుకున్నాడు. నోట్లోంచి

టాప్‌గుక్క కడుపులోకి వెళ్ళటం లేదు.

"ఇది వాపస్ యిచ్చి టాప్ తీస్కరా పో"

"ఓపెన్ చేసినంక వాపస్ తీస్కోరు సార్, గమ్మత్తుగ మాట్లాడ్తాండ్రు."

"మరిదేం చెయ్యమంటవ్ బే"

సరదాగా, బాలికి రాజన్ దగ్గర వుండే చనువు కొద్ది కొంచెం సాహసించి అన్నాడు.

"తాగేసెయ్యండ్రి సార్ బాగనే వుంటది"

బాలి సమాధానానికి గుక్క రెచ్చిపోయింది. అది బస్ట్ అయినట్టు కోపంగా వొచ్చి బాలి మొహమ్మీద పడింది. బాలి మొహమంతా బీరుతో తడిసిపోతుంది. బిందువులు బిందువులుగా మొహంమీంచి జారుతోంది. తుడుచుకోటానికి వాడి దగ్గర చేతులుతప్ప కర్చీఫ్ లేదు. రెండు చుక్కలు నాలుకమీద కూడా పడినయ్. అసహ్యం జుగుప్సవేసింది.

రాజన్ అసహ్యంగా కనిపించాడు.

అతని కళ్ళద్దాలు, అతని బట్టలు, అతని కాలేజీ, అతని సంస్కారం అంతా అసహ్యంగా కన్పించాయి బాలికి.

పక్కన వున్న యిద్దరూ తమకేమీ పట్టనట్లు సీసాలు నోట్లో పెట్టుకొని చీకుతున్నారు.

"పో, రాస్కెల్ ఇంకెందుకు నిల్చున్న వీడ, సువ్వర్‌కె బచ్చ"

బాలికి రాజన్‌ని బూతులు తిట్టాలనిపించింది.

పట్టుకుని కుక్కకి మల్లే చియ్యలు చియ్యలు పీక్కు తినాలనిపించింది.

మెల్లగా కదిలిపోతున్న బాలికి పక్కవాడటిగిన మాట వినిపించింది.

"ఏరా రాజా, పాపమా పోరణ్ణి అన్యాయంగా ఇజ్జత్ సివి గద"

"నో, నీకు తెల్వది కైలాసం, ఇంతో అంతో తాగినంకద. దీనికి అర్థం వుండాల్నన్నా, కాసంత మజా చెయ్యాల్నన్నా ఇట్లాంటి ఒకటో రెండో జేస్తేగానీ, ఎంజాయ్ అవదు—బస్టెషన్నీ, సరదా—"

ఏడుస్తూ నించున్నా బాలికి పిలుపులు తప్ప లేదు. ఎందుకు తప్పుతాయి?

వాళ్ళ సుఖాలకోసం, వాళ్ళ భోగాలకోసం,


"సాంప్రదాయ సిద్ధమయిన భారతీయ ఔషధాలకి ప్రత్యేకమయిన శక్తివుంది. ఉదాహరణకి, అమృతాంజన్."



ప్రకృతిలో లభించే అత్యంత శక్తివంతమయిన పది మూల ఔషధాలతో అమృతాంజన్ తయారు చేయబడుతోంది. అంటే అమృతాంజన్ చాలా శక్తివంతమయినది.

అందుచేత అమృతాంజన్ తలనొప్పులకు, జలుబులకు, వంటినొప్పులకు, బెణుకులకు శీఘ్రంగానూ, నిశ్చయంగానూ ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాదు అమృతాంజన్ సురక్షిత మయిన బాధా నివారిణి.

అమృతాంజన్ : 80 సంవత్సరాలకు పైబడిన నమ్మకమైన దివ్య ఔషధము

అమృతాంజన్
తలనొప్పులకు.
జలుబులకు.
వంటినొప్పులకు.
బెణుకులకు



AM-2148

వాళ్ళ అవసరాలు సర్దటంకోసం తను జీవిస్తున్నపుడు ఎలా తప్పుతాయి?

"బాలిగా" తెల్ల పై అరచింది.

బాలి వెళ్ళి నించున్నా కన్నీళ్ళు కప్పుకో లేకపోతున్నాడు.

తెల్ల పై విస్కీ బాటిల్ లాగే బాలీని దగ్గరకు తీసుకుంది.

అతను బాలి మొహమ్మీదంతా తన కర్చీఫ్‌తో తుడిచాడు.

బాలి వావురుమని జరిగిందంతా చెప్పుకున్నాడు.

అతను విస్కీలా నల్లబడిపోయాడు.

బాలి మొహాన్ని ఆప్యాయంగా నిమిరాడు. గుండెకు హత్తుకున్నాడు

బాలికి అవ్వ గుర్తొచ్చింది.

అయ్య గుర్తొచ్చాడు

మనసులోనే తెల్ల పైకే మొక్కుకున్నాడు.

దేవుడి పాదాలముందు కొబ్బరికాయ తల బాదుకున్నట్టు బాలి 'పై' ముందు బాదుకున్నాడు.

పై ఓదార్చింది. సానుభూతి పద్యాలు నడిచాయి.

మిర్చీ తినమని యిచ్చి బలవంతంగా తినిపించాడతను.

బాలి కొంచెం కొంచెం మామూలు స్థితికి వచ్చాడు.

"మేం పోతున్నాం రా పై" మస్తాన్‌గాడు వెళ్ళిపోయాడు.

బాలి ఒక్కసారి లేచి చుట్టూ చూశాడు. రాజన్ వాళ్ళ వ్యాచి తప్ప ఎవరు లేరు.

ఆర్.ఆర్. లాబ్స్ వెళ్ళే రోడ్డుమీదనుంచి లారీ వెడుతోంది, మత్తుగా.

గుబురుగా కమ్ముకున్న చెట్లమీంచి ఏదో కూస్తుంది, కొత్తగా.

"బాలీ కూచోరాదుర" పై సన్నగా కూస్తోంది.

"ఇపుడే వొస్తాన్ సార్" అని తన అడ్డామీదికి వచ్చి ఖాళీ బాటిల్స్ కూడేసిన సంచి తెచ్చుకున్నాడు. మిగిలిన ఒకటీ అరా ఏరుకుని-ఇట్నుంచే ఇంటికెళ్ళచ్చని?

తెల్లపై అతను ఎదురుగా కూచోపెట్టుకుని మాటలు చెబుతుంటే ఏదో ఆత్మీయత కలుక్కుమని తొంగి చూస్తుంది బాలికి.

విస్కీ బాటిల్ ఇంకా కొంచెం మిగిలింది.

అతనిక్కూడా ఇదీ అని చెప్పలేనిదేదో మిగిలినట్టుంది.

బాలి అతన్ని తండ్రిలా, తల్లిలా, దేవుడిలా యింకా యింకా దేంతో సరిపెట్టుకోవాలో తేలక ఆకాశంకేసి చూస్తున్నాడు.

చెప్పాల్సింది ఎలా మొదలెట్టాలో తెలీక అతను బాలివైపే చూస్తున్నాడు.

తెల్ల పై చేతులు బాలి మొహాన్ని దగ్గరికి తీసుకున్నాయి.

చేతులు కదలటం ప్రారంభించాయి.

బాలికి మొదటగా ఆశ్చర్యంగా వుంది. తరువాత అయోమయంగా వుంది. పిదప యింకా దశలు మారింది. భయం మొదలయింది.

చేతులు ఇనుప పట్కారు రెక్కల్లా బాలి నిక్కర్‌లోకి వెళ్ళాయి.

తొడల్ని నలిపేస్తున్నాయ్.

బాలికి చచ్చిపోతానేమోననిపించి తన్నుకోటం మొదలెట్టాడు.

పై పిచ్చిగా రక్కుతూ నిక్కర్ పీకేసింది.

రోట్లో రోకలికి మల్లే గుండె కొట్టుకోటం బాలికి.

బాలికి అర్థంకాని ఆవేశం వచ్చింది.

శవంమీదపడ్డ నక్కలా, దొంగలమీదపడ్డ పోలీసు కుక్కలా, గద్దలా రక్కాలనిపించింది. చంపాలనిపించింది. తెల్లదనాన్ని. పైని.

కానీ——

బాలి ఏం చేయగల్డు పాపం.

ఊపిరే ఆడకుండా అయింది.